ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 114 శనివారం 26-04-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..



- ఉగ్రవాదానికి ఊతమిస్తున్న పాకిస్థాన్‌కు భారత్ నుంచి ఒక్క చుక్క నీరు కూడా వెళ్లకుండా చూసే పూచీ మాది
- ఆ దిశగా తీసుకోవాల్సిన చర్యలపై కసరత్తు చేస్తున్నాం
- హెూం మంత్రి అమిత్ షా నేతృత్వంలో భేటీ అనంతరం కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ వెల్లడి
- భద్రతా దళాలు అప్రమత్తం.. సిబ్బంది సెలవులు రద్దు
- వెంటనే విధుల్లో చేరాలని ఆదేశాలు
- శ్రీనగర్‌కు ఆర్మీ చీఫ్.. అక్కడ భద్రత పరిస్థితిపై సమీక్ష
- సరిహద్దుల్లో రాఫెల్స్ గర్జన.. ఐఏఎఫ్ యుద్ధ విన్యాసాలు

# చుక్క నీరు పోనివ్వం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25: సింధు జలాలను మళ్లించే యత్నాలను యుద్ధచర్యగా భావిస్తామంటూ పాక్ చేసిన వ్యాఖ్యలపై భారత్ తీవ్రస్థాయిలో స్పందించింది! ఉగ్రవాదానికి ఊతమిస్తున్న దాయాది దేశానికి మన గడ్డ మీద నుంచి ఒక్క చుక్క నీరు కూడా వెళ్లకుండా చూసే పూచీ తమదని కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ తేల్చిచెప్పారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేస్తున్నట్టు భారత్ ప్రకటించిన సంగతి తెలిసిందే. దీనిపై భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికకు కేంద్ర హెూం మంత్రి అమిత్ షా నేతృత్వంలో శుక్రవారం ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. ఈ భేటీకి కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్, వివిధ మంత్రిత్వ శాఖలకు చెందిన పలువురు సీనియర్ అధికారులు హాజరయ్యారు. ఇప్పటికే ఆ ప్రాంతంలో ఉన్న నదులపై నిర్మించిన ఆనకట్టల స్టోరేజీ సామర్థ్యాన్ని, ఆపరేషనల్ సామర్థ్యాన్ని పెంచాలని అందులో నిర్ణయించారు.

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25: సింధు జలాలను మళ్లించే యత్నాలను యుద్ధచర్యగా భావిస్తామంటూ పాక్ చేసిన వ్యాఖ్యలపై భారత్ తీవ్రస్థాయిలో స్పందించింది! ఉగ్రవాదానికి ఊతమిస్తున్న దాయాది దేశానికి మన గడ్డ మీద నుంచి ఒక్క చుక్క నీరు కూడా వెళ్లకుండా చూసే పూచీ తమదని కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ తేల్చిచెప్పారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేస్తున్నట్టు భారత్ ప్రకటించిన సంగతి తెలిసిందే. దీనిపై భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికకు కేంద్ర హెూం మంత్రి అమిత్ షా నేతృత్వంలో శుక్రవారం ఉన్నతస్థాయి సమావేశం జరిగింది.

ఈ భేటీకి కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్, వివిధ మంత్రిత్వ శాఖలకు చెందిన పలువురు సీనియర్ అధికారులు హాజరయ్యారు. ఇప్పటికే ఆ ప్రాంతంలో ఉన్న నదులపై నిర్మించిన ఆనకట్టల స్టోరేజీ సామర్థ్యాన్ని, ఆపరేషనల్ సామర్థ్యాన్ని పెంచాలని అందులో నిర్ణయించారు. ఈ భేటీ అనంతరం పీటీఐ వార్తాసంస్థతో మాట్లాడిన సీఆర్ పాటిల్.. ప్రధాని నరేంద్రమోదీ తమకు ఈ దిశగా పలు సూచనలు చేశారని, వాటిపై సమావేశంలో చర్చించామని, వాటిని సమర్థంగా అమలుచేసేందుకు అమిత్ షా పలు సూచనలు చేశారని తెలిపారు. "నీటి నిలిపివేతకు సంబంధించి వ్యూహాన్ని ఈ భేటీలో సిద్ధం చేశాం. అందులో భాగంగా మూడు ప్రత్యామ్నాయాలపై చర్చించాం. సింధు జలాల నుంచి ఒక్క చుక్క నీరు కూడా పోకుండా తీసుకోవాల్సిన స్వల్పకాలిక, మధ్యకాలిక, దీర్ఘకాలిక చర్యలపై ప్రభుత్వం



కసరత్తు చేస్తోంది. త్వరలోనే ఆయా నదుల్లో పూడికతీత పనులు పూర్తిచేసి, నీటిని మళ్లిస్తాం" అని ఆయన వివరించారు. అనంతరం.. "సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేస్తూ మోదీ ప్రభుత్వం తీసుకున్న చరిత్రాత్మక నిర్ణయం న్యాయబద్ధమైనది. అది దేశ ప్రయోజనాల కోసం తీసుకున్న నిర్ణయం. సింధు జలాల్లో ఒక్క చుక్క నీరు కూడా పాకిస్థాన్‌కు వెళ్లకుండా మేం చూస్తాం" అని ఆయన 'ఎక్స్'లో కూడా పోస్ట్ చేశారు. పర్యాటకులపై దాడి నేపథ్యంలో అత్యంత కఠినమైన నిర్ణయాలు తీసుకోవడం ద్వారా.. ఉగ్రవాదాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోమన్న బలమైన సందేశాన్ని భారతదేశం పాక్‌కు పంపిందని ఆయన పేర్కొన్నారు.

## పాక్ పౌరుల జాబితా...
# పంపండి..

- రాష్ట్రాల సీఎంలకు అమిత్ షా ఆదేశం
- అటారీ-వాఘా సరిహద్దుకు పాక్ పర్యాటకులు



**న్యూఢిల్లీ,ఏప్రిల్25:** ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాక్ జాతీయులను గుర్తించి వారిని వెనక్కి పంపించే ఏర్పాట్లు చేయాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అన్ని రాష్ట్రాలను కోరారు. ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రుల తో ఆయన శుక్రవారం మాట్లాడారు. తొలుత స్థానికంగా ఉంటున్న పాకిస్థానీయులను గుర్తించి ఆ సమాచారం కేంద్రానికి పంపించాలని కోరారు. అప్పుడే వారి వీసాల రద్దుకు అవకాశం ఉంటుందన్నారు. గతంలో భారత్ సార్క్ వీసా పొడిగింపు పథకం కింద చాలా మంది పాక్ జాతీయులకు భారత్‌లో పర్యటించే అవకాశాలను కల్పించారు. ఈ ప్రోగ్రామ్ కింద భారత్‌లో ఉన్న ఎవరైనా సరే 48 గంటల్లో దేశాన్ని వీడాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. పహల్గాంలో ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఇరు దేశాలు పోటా పోటీగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాయి. అలాంటి వేళ దేశంలోని వివిధ రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్థాన్ జాతీయులను వెంటనే వెనక్కి పంపాలని కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకొంది. దాంతో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. శుక్రవారం దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆయన స్వయంగా ఫోన్ చేసి.. వారికి ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. మీ మీ రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్థానీయులను గుర్తించి.. వారిని వెంటనే పాకిస్థాన్ పంపాలని సూచించారు. మరోవైపు పహల్గాం ఉగ్రదాడిలో పాకిస్థాన్ ప్రమేయం ఉందని భారత్ తగిన ఆధారాలను సేకరించింది. అందుకు సంబంధించిన ఆధారాలను ఇప్పటికే వివిధ దేశాలకు చెందిన విదేశీ కార్యదర్శులకు భారత విదేశీ వ్యవహారాల కార్యదర్శి విక్రమ్ మిస్రీ అందజేశారు.

# సిద్దిపేటకు తెలంగాణకు పేగుబంధం

### యువత ర్యాలీని ప్రారంభించిన హరీష్ రావు

**సిద్దిపేట,ఏప్రిల్ 25:** తెలంగాణ ఉద్యమానికి సిద్దిపేటకు పేగు బంధం ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. నేడు విద్యార్థులు, యువత చేపట్టిన పాదయాత్ర రేపు బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడానికి విజయ యాత్రగా కాబోతున్నదని చెప్పారు. సిద్దిపేట నియోజకవర్గం కేంద్రం రంగదాంపల్లి అమర వీరుల స్థూపం నుంచి వరంగల్ సభ వద్దకు వెయ్యి మంది విద్యార్థి, యువత చేపట్టిన పాదయాత్రను హరీశ్‌రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..నాడు సిద్దిపేట నుంచే కేసీఆర్ సైకిల్ యాత్ర చేపట్టి వరంగల్ సభకు ఊళ్లకు ఊళ్లు కదిలించారని గుర్తుచేశారు.

చాలా పార్టీలు పుడుతుంటాయి, పోతుంటాయి.. కానీ బీఆర్ఎస్ మాత్రం లక్ష్యాన్ని ముద్దాడిందని తెలిపారు. కేసీఆర్ అనే ఒక గొంతు కోట్ల గొంతుకలను ఏకం చేసిందన్నారు.

## దేశాన్ని చీల్చడమే ఉగ్రవాదుల లక్ష్యం

ఉగ్రవాదం తుదముట్టించేందుకు సంఘటిత పోరాటం

శ్రీనగర్‌లో మీడియాతో రాహుల్



**శ్రీనగర్,ఏప్రిల్ 25:** పహల్‌గామ్ ఉగ్ర దాడి వెనుక వ్యూహం దేశ ప్రజలను చీల్చడం అని, ఉగ్రవాదాన్ని శాశ్వతంగా ఓడించేందుకు భారత్ సంఘటితంగా నిలవడం తప్పనిసరి అని లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ శుక్రవారం ఉద్ఘాటించారు. 'అది దుర్భర విషాదం. ఏమి జరుగుతోందో తెలుసుకుని, సాయం చేయడానికి ఇక్కడికి వచ్చాను. జమ్మూ కాశ్మీర్ ప్రజలు అందరూ ఈ భీకర దాడిని ఖండించారు. వారు దేశానికి పూర్తి మద్దతు ప్రకటించారు' అని రాహుల్ శ్రీనగర్‌లో విలేకరులతో చెప్పారు. శుక్రవారం ఉదయం శ్రీనగర్ చేరుకున్న కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ క్షతగాత్రుల గురించి వాకబు చేయడానికి బాదామిబాఘ్ కంటోన్మెంట్ లో ఆర్మీ 92 బేస్ ఆసుపత్రిని సందర్శించారు.

## అమెరికా కోసమే
# నానా గడ్డీ కరిచాం...

- ఉగ్రవాదులను అందుకే పెంచి పోషించాం - పాక్ రక్షణమంత్రి ఖవాజా సంచలన వ్యాఖ్యలు



**లాహోర్,ఏప్రిల్25:** తమ గడ్డపై ఉగ్రవాదులే లేరంటూ ప్రగల్భాలు పలికిన పాకిస్థాన్ ఇప్పుడు అసలు నిజాలను బయటపెట్టింది అమెరికా కోసం అడ్డమైన గడ్డీ కరిచామి పేర్కొంది. ఉగ్ర సంస్థలకు నిధులు, ఉగ్రవాదులకు శిక్షణ నిజమేనంటూ స్వయంగా ఆ దేశ రక్షణమంత్రే అంగీకరించారు. ఓ అంతర్జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన చేసిన వ్యాఖ్యలు దాయాది దేశం పాక్ ఇంతకాలం దాస్తూ వచ్చిన నిజాలను ప్రపంచానికి చెప్పకనే చెప్పేసింది. ఎలా ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చిందీ అన్న నీచ బుద్ధిని బయటపెట్టాయి. అయితే, అమెరికాకోసమే తాము ఉగ్రవాదులను పెంచి పోషించామంటూ ఆ మంత్రి వ్యాఖ్యానించడం గమనార్హం. పహల్గాం దాడి తర్వాత భారత్‌తో నెలకొన్న ఉద్రిక్తతలపై పాక్ రక్షణమంత్రి ఖవాజా ఆసిఫ్ మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ఉగ్ర సంస్థలకు నిధుల సమీకరణ, ఉగ్రవాదులకు శిక్షణ, మద్దతు వంటివి పాక్ చాలాకాలంగా చేస్తోంది? దీనిపై మీ స్పందన ఏంటని జర్నలిస్టు ప్రశ్నించారు. దీనికి ఖవాజా బదులిస్తూ.. అమెరికా, బ్రిటన్ సహా పశ్చిమదేశాల కోసమే మూడు దశాబ్దాల పాటు– మేం ఈ చెత్త పనులన్నీ చేస్తున్నాం. అయితే అది పొరబాటు– అని అర్థమైంది. దానివల్ల పాక్ చాలా ఇబ్బందులు పడింది. సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకంగా జరిగిన యుద్ధంలో మేం చేరకపోయి ఉంటే.. పాక్‌కు తిరుగులేని ట్రాక్ రికార్డ్ ఉండేదని అన్నారు. ఇదే ఇంటర్వ్యూలో లష్కరే తోయిబా గురించి ప్రస్తావించారు. అది పాత పేరు అని, ఇప్పుడు తమ దేశంలో దాని ఉనికిలేదని అన్నారు. మరోవైపు, ఉద్రిక్తతల నేపథ్యంలో సరిహద్దుల్లో పాక్ తన బలగాలను పెంచుతున్నట్లు తెలుస్తోంది.

## జబులు నింపుకునేందుకే
# కాళేశ్వరం

- వచ్చే కేబినెట్‌లో ఎన్‌డీఎస్‌ఏపై చర్చించి చర్యలు
- బిఆర్‌ఎస్ రైతులకు క్షమాపణలు చెప్పాలి
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్ 25: రైతులకు బీఆర్ఎస్ క్షమాపణ చెప్పాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎన్‌డీఎస్‌ఏ రిపోర్టుపై అధ్యయం చేస్తామన్నారు. వచ్చే కేబినెట్‌లో ఎన్‌డీఎస్‌ఏపై చర్చించి చర్యలు తీసుకుంటామన్నారు. ఎవడి అయ్య జాగీరు అని కట్టారని ప్రశ్నిస్తూ.. కాళేశ్వరం రైతుల కోసం కాదు జేబులు నింపుకునేందుకు కట్టారు అంటూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్‌డీఎస్‌ఏ రిపోర్టు రావడంతో బీఆర్ఎస్‌పై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై నేషనల్ డ్యామ్ సేఫ్టీ ఆథారిటీ ఇచ్చిన నివేదికను చూసి బీఆర్ఎస్ నేతలు సిగ్గు పడాలంటూ మండిపడ్డారు. కాళేశ్వరంతో అద్భుతాలు సృష్టిస్తున్నామని చెప్పి లక్ష కోట్ల ప్రాజెక్ట్ కట్టారని.. ఎన్‌డీఎస్‌ఏ నివేదిక చూసి బీఆర్ఎస్ సిగ్గుపడాలన్నారు. 'మీరే డిజైన్ చేశారు.. మీరే కట్టారు.. మీరుండగానే కూలిపోయింది' అని తెలిపారు. మేడిగడ్డ సుందిళ్ళ నిరుపయోగంగా ఉన్న రికార్డు స్థాయిలో పంటలు పండాయని తెలిపారు. అబద్ధాలు తప్పులపై బతకాలని బీఆర్ఎస్ అనుకుంటోందని.. అది కుదరదని స్పష్టం చేశారు. నిర్మాణం చేసిన వాళ్ళు.. చేయించిన వాళ్ళు రైతులకు ద్రోహం చేశారని ఆరోపించారు.

# ఫలించిన ఏఐటీయూసీ కృషి

**ఇకపై సింగరేణి జనరల్ మజ్దూర్లను జనరల్ అసిస్టెంట్ గా గుర్తింపు**

**డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎండీ నజీర్ అహ్మద్**



**తొలిసమయం, ఇల్లందు. ఏప్రిల్ 25**

ఇల్లందు:ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఇల్లందు బ్రాంచ్ కార్యవర్గ సభ్యుల సమావేశం స్థానిక విఠల్ రావు భవన్ నందు జరిగింది ఈ సమావేశంలో డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎండీ నజీర్ అహ్మద్ లు మాట్లాడుతూ సింగరేణి లో కార్మికుల డిజిగ్నేషన్ మార్పును అమలు జరుపుతూ సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు నెరవేరిన 14 వేల మంది జనరల్ మజ్దూర్ల కోరిక సింగరేణి భవన్, ఏప్రిల్ 23 2025 సింగరేణి సంస్థలో కేటగిరి-1లో పనిచేస్తున్న జనరల్ మజ్దూర్లను ఇకపై ఆ పేరుతో కాకుండా జనరల్ అసిస్టెంట్ గా నామకరణం చేస్తూ సింగరేణి యాజమాన్యం ఏప్రిల్ 23వ తేదీన ఉత్తరులు జారీ చేసింది.ఇటీవల జరిగిన జాతీయ స్థాయి వేజ్ బోర్డు ఒప్పందంలో ఈ పేరు మార్పునకు సంబంధించి తీసుకున్న నిర్ణయాన్ని సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ శ్రీ ఎన్.బలరామ్ తక్షణమే అమలు జరపాలని ఆదేశించడంతో ఈ మేరకు సర్క్యులర్ జారీ చేయడం జరిగింది. దీనితో జనరల్ మజ్దూర్ అనే పేరు ఇకపై కనుమరుగు కానుంది. దీనిపై సింగరేణిలోని 14 వేల మంది జనరల్ మజ్దూర్ల తోపాటు కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. ఇప్పటివరకు సింగరేణి సంస్థలో కేటగిరీ-1లో పనిచేసే వారిని జనరల్ మజ్దూర్ అని పిలవడం అలవాటుగా వస్తుంది. మజ్దూర్ అంటే హిందీలో కార్మికుడు, కూలి అని అర్థం. సింగరేణి సంస్థలోనే కాక కోల్ ఇండియాలో కూడా ఈ కింది స్థాయి ఉద్యోగులను ఇదే పేరుతో పిలుస్తూ వస్తున్నారు. బొగ్గు తవ్వకం తొలి రోజుల్లో గుత్తే దారులే యజమానులుగా ఉంటుండేవారు. బొగ్గు తవ్వడం కోసం పల్లె ప్రాంతం నుంచి కూలీలను (మజ్దూర్) లను తీసుకొని వస్తుండేవారు. కాలక్రమంలో బొగ్గు గనులు జాతీయకరణ జరిగిన తర్వాత ఈ మజ్దూర్ లను అన్ని రకాల శారీరక శ్రమకు సంబంధించిన పనులకు వినియోగిస్తుండేవారు. కనుక వీరిని జనరల్ మజ్దూర్ లుగా గుర్తించడం చేశారు. గతంలో కేవలం నిరక్షరాస్యులు మాత్రమే జనరల్ జనరల్ మజ్దూర్లు పనిచేస్తుండేవారు. కానీ నేడు కారుణ్య నియామకాల్లో ఉన్నత చదువులు చదివిన వారు కూడా తొలుత బదిలీ వర్కర్లుగా ఎంపికై ఏడాది తర్వాత జనరల్ మజ్దూర్లుగా గుర్తించబడుతున్నారు. బొగ్గు ఉత్పత్తి ప్రక్రియలో జనరల్ మజ్దూర్లు కూడా కీలకంగా ఉంటున్నందువల్ల, వీరి వృత్తికి కూడా సముచిత గౌరవం ఇవ్వాలన్న ఉద్దేశంతో జనరల్ మజ్దూర్ అనే పేరును తొలగించి జనరల్ అసిస్టెంట్ గా మార్పు చేశారు. ఈ మార్పును వెంటనే అమలు జరిపిన సంస్థ ఛైర్మన్ శ్రీ ఎన్. బలరామ్ కు ఎఐటియుసి హర్షం వ్యక్తం చేస్తున్నామని అన్నారు ఈ సమావేశంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, కార్యవర్గ సభ్యులు మంచాల వేంకటేశ్వర్లు, బొల్లేద్దుల శ్రీనివాస్, గుగులోత్ కృష్ణ, దాట్ల వేంకటేశ్వర్లు, పి యుగేందర్, బానొత్ బాలాజీ, నూనె శ్రీనివాస్, టి వేంకటేశ్వరరావు, చాంద్ పాష, ఎస్ రవి, తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లి, పోతురాజు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో

# తుంబూరు దయాకర్ రెడ్డి, మేకల మల్లి బాబు యాదవ్



**తొలిసమయం, ఇల్లందు. ఏప్రిల్ 25**

నేలకొండపల్లి మండలం భైరవుని పల్లి గ్రామంలో యాదవులంతా భైరవనిపల్లి యాదవ సంఘం ఆధ్వర్యంలో రాజకీయాలు వర్గాల కతీతంగా నూతనంగా గంగమ్మ తల్లి గుడిని ఏర్పాటు చేసుకుని శుక్రవారం నాడు గంగమ్మ తల్లి,పోతురాజు విగ్రహ ప్రతిష్టా కార్యక్రమం ఘనంగా జరిగింది. . వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మాత్యులు గారి ఖమ్మం క్యాంప్ ఆఫీస్ ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, జిల్లా అఖిలభారత యాదవ్ మహాసభ గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు యాదవ్ లు పాల్గొన్నారు. గ్రామంలోని యాదవులు ఘన స్వాగతం పలికి గంగమ్మ తల్లి గుడిలో ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాడి పంటలు పుష్కలంగా పండాలని, సమృద్ధిగా వానలు కురవాలని, ప్రజలందరికీ అవసరమైనప్పటికీ అనాదిగా కురుమ యాదవులు మాత్రమే గంగమ్మ తల్లికి, పోతురాజుకు బోనాలతో మొక్కులు తీర్చుకొని సేవిస్తుంటారని, ప్రతి గ్రామంలో ఈ సాంప్రదాయం కలిగి ఉండటం చాలా గర్వకారణం అని పేర్కొన్నారు. వనభోజనాల సాంప్రదాయం కూడా శ్రీకృష్ణ పరమాత్మ కాలము నుండి కొనసాగటం చాలా గొప్ప సాంప్రదాయమని తెలిపారు. భైరవునిపల్లి గ్రామంలో ఇంటిలోనుండి బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా గుడి వద్దకు వెళ్లి మొక్కులు చెల్లించారు. గ్రామం అంతా పండుగ వాతావరణం తో జాతరను తలపించింది . విగ్రహాలను ఊరేగింపుగా తీసుకొని వచ్చి ప్రతిష్ట చేయడం జరిగింది. పూజారులు జొన్నభట్ల ప్రసాద్ శాస్త్రి నాగయ్య శాస్త్రి ఆధ్వర్యంలో యంత్ర స్థాపన, కళ్యాణం, విగ్రహ ప్రతిష్ట, దృష్టి కుంభం, పూర్ణాహుతి, మహదాశీర్వచనం కార్యక్రమాలతో పాటు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మల్లెబోయిన శ్రీనివాస్, మల్లె బోయిన ఉపేందర్, చేతుల నాగేశ్వరరావు మొరిమేకల కోటయ్య, కనక బండి కనకరాజు బుర్ర వెంకన్న, బాలిన చిన్న నారాయణ కనక బండి రమేష్, నూక చిన్న నాగయ్య బొల్లం సత్యనారాయణ, కనక బండి సత్యనారాయణ నూక సీతారాములు, కవిత, బొల్లం రామారావు నూక వెంకటేశ్వరరావు, బుర్రనాగభూషణం, బాలిన కోటయ్య శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య కొర్లకుంట నాగేశ్వరరావు, గోళ్ళ శ్రీనివాసరావు మరికంటి రమేష్ మరియు గ్రామస్తులు యాదవ బంధువులు మిత్రులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు

# ఉగ్రదాడులపై సమగ్ర విచారణ జరపాలి

**- దోషులను కఠినంగా శిక్షించాలి - సిఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి**



**తొలిసమయం, ఇల్లందు. ఏప్రిల్ 25**

పహల్గాంలో పర్యాటకులను ఉగ్రవాదులు అమానుషంగా చంపడాన్ని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి తీవ్రంగా ఖండించారు, మృతులకి నివాళులర్పించారు, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సిఐటీయూ ఆద్వర్యంలో మార్కెట్ అడ్డా వద్ద పహల్గామ్ ఉగ్రదాడులను ఖండిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటియు ఇల్లందు మండల కన్వీనర్ తాళ్లూరి కృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ... జమ్మూ కాశ్మీర్ లో పర్యటించడానికి వెళ్లిన సందర్శకులని ఉగ్రవాదులు కాల్చి చంపడం హేయమైన చర్య అని అన్నారు. మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరూ ఈ చర్యలను ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. మిల్ట్రీ దుస్తుల్లో ఉగ్రవాదులు వచ్చారని కథనాలు వెలువడుతున్నాయని, ఉగ్రవాదుల దాడిని ఆసరాగా చేసుకొని దేశంలో మత విద్వేషాలను సృష్టించే శక్తులు తప్పుడు ప్రచారాలు విస్తృతంగా చేస్తున్నాయి. ఉగ్రదాడులను దేశంలోని ముస్లింలను దోషులుగా చిత్రించే ప్రయత్నం జరుగుతోందని అన్నారు. ఇది ఎంత మాత్రం సరైనది కాదు. గత పది సంవత్సరాలుగా బిజెపి ఉగ్రవాదాన్ని నిర్మూలించామని చెప్పుకుంటున్న గొప్పల డొల్లతనం బయటపడిందని విమర్శించారు. పహల్గామ్ ఉగ్రదాడులలో ప్రభుత్వ భద్రతా వైఫల్యాలలకు కేంద్రం బాధ్యత వహించాలని అన్నారు. మొత్తం ఘటనపై సమగ్రమైన విచారణ చేయడం ద్వారా వాస్తవాలు ప్రజల ముందు పెట్టాలని అన్నారు. దేశంలో శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పాలని కోరారు. తమ రాజకీయ ప్రయోజనాల కోసం దేశంలో మత విద్వేషం రెచ్చగొడుతున్న మతోన్మాదుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రజలంతా ఐక్యంగా ఉగ్రవాదాన్ని ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాదానికి కులం మతం లేదన్నారు. ఈ కార్యక్రమంలోకామ నాగరాజు, మహమూద్ భద్రూ,సత్యనా రాయణ కోరి, అజీజ్,రాము, మేకల బాబు,సీతారాములు, రాజశేఖర్, వీరస్వామి, సూర్య నారాయణ,చుక్కయ్య, బిక్కు ధర్మయ్య, మూడు సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లా కు పి.సి.సి. పరిశీలకూలుగా చంద్రశేఖర్ గౌడ్ ఎండి. అవేజ్ లు నియామకం





**తొలి సమయం, హైదరాబాద్ ఏప్రిల్ 25:** నిర్మల్ జిల్లాకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పరిశీలకులుగా శ్రీ చంద్రశేఖర్ గౌడ్, ఎండి.అవేజ్, తెలం గాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మీనాక్షి నటరాజన్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ బొమ్మ. మహేష్ కుమార్ గౌడ్ గ నియమించారు.

## కాశ్మీర్ లో టెర్రర్ ఎటాక్ లో ప్రాణాలు కోల్పోయిన మృతులకు నివాళులు



**తొలిసమయం, ఇల్లందు. ఏప్రిల్ 25**

ఉన్మాద సిద్ధాంతాలను తిప్పికొడుదాం సమానత్వ భావాలను ఎత్తిపడదాం అనే నినాదంతో 24 గ్రౌండ్లో సింగరేణి రన్స్ అండ్ గోల్స్ వాకర్స్ ఈ సందర్భంగా షేక్ యాకుబ్ షావలి,కలవల రాజారం,పాలెపు ఆనంద్ కొడారి రాజేందర్ శంకర్రావు పాల్గొని మాట్లాడుతూ కాశ్మీర్ లో పర్యాటకులపై ముష్కర దాడులు అత్యంత హేయమైన చర్య. భూగోళం మీద మతాల అధిపత్యం కాదని మానవత్వాన్ని చూపి మనిషి తత్వానికి విలువనివ్వాలీ రాజకీయ ఆదిపత్యం కోసం పాలకులు ఉన్మాద సిద్ధాంతాలను ప్రజలపై రుద్దుతున్నారు.వాటి వెలుగులోనే మనుష అమూర్త భావనకులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు.వాటి పర్యవసనాల ఫలితంగా ఇటువంటి అమానవీయ ఘటనలు , దాడులు జరుగుతున్నాయి.గత దశాబ్ద కాలంగా దేశంలో మత ప్రాధాన్యత రాజకీయాలు అధికారంలో ఉన్నాయని, వారి దౌత్య విధానాల ఫలితంగా ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయనే అనుమానాలు దేశ ప్రజలలో నెలకొని ఉన్నాయి. ప్రపంచ మానవాళి శ్రేయస్సు కోరుకునే సమానత్వ భావాలను, రాజకీయాలను యువతరం, ప్రజానీకం ఎత్తిపట్టాలని పిలుపు.టెర్రర్ ఎటాక్ తరువాత దేశంలో విద్వేషాలు, వైషమ్యాలు కేంద్రంగా కాకుండా తార్కికంగా, హేతుబద్ధంగా విషయాలు కేంద్రంగా ఆలోచనలు చేయాలీ ఫేక్ ప్రచారాలు, అర్ధ సత్య ప్రచారాలు పట్ల అప్రమత్తంగా ఉండాలీ టెర్రర్ ఎటాక్ లో ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలి దేశ యువత మానవతా, సమానత్వ భావాలను కాపాడటానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజు కాంట్రాక్టర్ సిహెచ్ రమేష్, శ్రీనివాసరావు, కంచర్ల శ్రీనివాసరావు ,శివ, గోపాల్ కరీం రాజేష్ సలీం అశోక్ అక్బర్ రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభా ప్రాంగణం పరిశీలన



**తొలిసమయం, ఇల్లందు. ఏప్రిల్ 25**

బిఏప్రిల్ 27న ఎల్కతుర్తి లో జరగబోయే భారత రాష్ట్ర సమితి 25 వసంతాల రజతోత్సవ సభ ప్రాంగణాన్ని ఈరోజు భారత రాష్ట్ర సమితి రాజ్యసభ సభ్యులు శ్రీ.వద్దిరాజు రవిచంద్ర, మరియు %దీ=ా% పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగ కాంతరావు తో కలిసి సభా ప్రాంగణాన్ని పరిశీలించిన ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే శ్రీమతి హరిప్రియ నాయక్, మరియు భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపక సభ్యులు మరియు మాజీ జిల్లా అధ్యక్షులు లిదిండిగాల రాజేందర్ సభా ప్రాంగణ పరిశీలన తర్వాత ఇల్లందు నుండి సభా ప్రాంగణానికి చేరుకునే రహదారి మార్గాన్ని మరియు రూట్ మ్యాప్ ని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా డిసిసి డైరెక్టర్ లక్కినేని సురేందర్రావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉద్యమ సీనియర్ నాయకులుసిలివేరి సత్యనారాయణ టేకులపల్లి మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్ గౌడ్,ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర్రావు, %ఐదీ+ఖా% ఇల్లందు ఏరియా వైస్ ప్రెసిడెంట్ జాఫర్ హుస్సేన్, ఇల్లందు మండల అధ్యక్షుడు శీలం రమేష్, గార్ల మండల అధ్యక్షుడు గంగావతి లక్ష్మణ్ నాయక్ ప్రధాన కార్యదర్శి, ఖమ్మంపాటి రేణుక, బయ్యారం మండలం పిఎసిఎస్ గంగుల సత్యనారాయణ, టేకులపల్లి ఉపాధ్యక్షుడు చీమల సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎస్కే ఘాజి, ఇల్లందు పట్టణ యువజన నాయకులు గిన్నారపు రాజేష్,మాజీ ఎంపీటీసీ జర్పుల లచ్చు, భానోత్ నాగేందర్, పాల్గొన్నారు.

# భూములు కోల్పోయిన రైతుల ఆర్బిట్రేషన్ పూర్తయింది



తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 25
జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలు లో శుక్రవారం గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే లో భూములు కోల్పోయిన గీసుకొండ మండలం బొడ్డుచింతలపల్లి గ్రామ రైతులతో జిల్లా కలెక్టరేట్ మరియు మెజిస్ట్రేట్ డాక్టర్ సత్య శారద ఆధ్వర్యంలో ఆర్బిట్రేషన్ నిర్వహించడమైనది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే 163జి నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతుల ఆర్బిట్రేషన్ పూర్తయిందని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ ఆర్బిట్రేషన్‌లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్టీవో సత్యపాల్ రెడ్డి, గీసుకొండ తాసిల్దార్ రియాజుద్దీన్ , కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# సంతాప, శాంతి ర్యాలీ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి




**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 25**
జమ్మూ కశ్మీర్ పహల్గాం ప్రాంతంలో జరిగిన ఉగ్రవాద దాడిలో అమాయక పర్యాటకుల ప్రాణనష్టం దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. భారతమాత బిడ్డలైన 28 మంది పర్యాటకులు ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషాదకరం. ఈ దారుణ ఘటనపై ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ యువజన విభాగం ఆధ్వర్యంలో ఈ రోజు శుక్రవారం సాయంత్రం 7:00 గంటలకు పబ్లిక్ గార్డెన్ గాంధీ విగ్రహం వద్ద పోలీస్ హెడ్ క్వార్టర్స్ సర్కిల్ లో ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పశ్చిమ ఎమ్మెల్యే నాని రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ఎర్రబెల్లి స్వర్ణ, గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి హనుమకొండలో అమరుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మత విద్వేషాలు రెచ్చగొట్టే ఉగ్రవాదుల కుట్ర ఇది కశ్మీర్‌లో జరిగినా దాని ప్రకంపనలు అన్ని రాష్ట్రాల్లో గుబురుపుట్టిస్తున్నాయి. అమాయకులపై ఇలాంటి దాడులు జరగడం అత్యంత బాధాకరం. భారతీయుల ఐక్యతను దెబ్బతీసేందుకు ఉగ్ర మూకలు ప్రయత్నిస్తున్నా, మన ప్రజలు శాంతియుతంగా, ఐక్యంగా ఎదుర్కొనాలి. భారతీయుల ఆత్మస్థైర్యాన్ని ఎలాంటి దొంగదెబ్బలతోనూ దెబ్బతీయలేరు. దేశ భద్రతకు ముప్పుగా మారుతున్న ఇటువంటి ఘటనలపై కేంద్ర ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ దారుణ ఘటన ఖండిస్తూ ర్యాలీ నిర్వహించారు.

# రజతోత్సవ సభతో లాభం లేదు...




**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 25**
హనుమకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మాట్లాడుతూ ఈనెల 27న జరిగే రజతోత్సవ సభ నేపథ్యంలో ప్రజలు ఒక సర్కస్ జోకర్ ని చూడడానికి వస్తారు తప్ప మరి ఏమి లేదు వాళ్ళు చేసే దౌర్జన్యాలు వాళ్ళ చేసే భూకబ్జాలు వాళ్ళు చేసే పనులు ఏ ఒక్క పని కూడా ప్రజలు మెచ్చుకోలేదు ఈ సభ వల్ల ఏ ప్రయోజనం లేదు ప్రజలు వాళ్లకు తిరుగుబడి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారు వాళ్ళు చేసే కుట్రలు కుతంత్రాలు నా దగ్గర ఎవిడెన్స్ ఉంది గత పది సంవత్సరాలు వాళ్ళు చేసిన పనులు ఈ పదహారు నెలల్లో మేము చేసిన పనులు నిరూపించుకోవడానికి వాళ్ళు సిద్ధంగా ఉన్నారా అని నేను మీడియా ద్వారా తెలుపుతున్నాను వాళ్ల చేసిన పనులు ప్రజలు చూస్తున్నారు మేము చేసిన ప్రజా పాలన ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ఇందులో భాగంగా ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ఎర్రబెల్లి స్వర్ణ, గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ వెంకట్రాం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్స్, కాంగ్రెస్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మలేరియా నిర్మూలనకై అవగాహన ర్యాలీ

## వైద్యాధికారులు డాక్టర్ చైతన్య డాక్టర్ కవిత

**తొలిసమయం దంతాలపల్లి ఏప్రిల్ 25**
దంతాలపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవం,సందర్భంగా అవగాహన ర్యాలీ మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ చైతన్య, డాక్టర్ కవిత మాట్లాడుతూ గ్రామాలలో నీటి నిల్వలు లేకుండా ఇంటి చుట్టుపక్క పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు అదేవిధంగా ప్రతి ఫ్రైడే - డ్రై డే (వారంలో ఒకరోజు శుక్రవారం రోజు ఇంటిలో నీరు నిల్వ ఉంచుకునే పాత్రలు వస్తువులను శుభ్రంగా కడిగి ఆరబెట్టుకోవడం) పాటించాలని తెలియజేయడం జరిగినది. ఇంటింటికి దోమతెర-ఇక రాదు మలేరియా వేపాకు పొగ -దోమలకు సెగ నీటి నిలువలు -దోమలకు ఆవాసాలు ప్రతి ఫ్రైడే- డ్రై డే అందరి ఆరోగ్యం -మన అందరి బాధ్యత నినాదాలతో గ్రామాలలో ప్రతి ఆశా కార్యకర్త బాధ్యతగా ఉండాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగినది ఈ ర్యాలీ కార్యక్రమంలో డాక్టర్



కవితా మేడం మరియు హెల్త్ సూపర్వైజర్ బీమా నాయక్ ,హెచ్ వి మంగమ్మ, సుజాత, ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ డాక్టర్స్ వాణి ,అనూష, హెల్త్ అసిస్టెంట్ తల్లాడి చలపతిరావు శ్రీనివాసులు కళావతి ఆశాలు పద్మ సైదమ్మ పాల్గొనడం జరిగినది.

# టిఆర్ఎస్ రజతోత్సవ సభలో ఉద్యమకారుల సంక్షేమ బోర్డుపై తమ వైఖరి కేసీఆర్ ప్రకటించాలి

## ఉద్యమకారుల సంఘం తొర్రూరు ముద్దసాని వెంకటేశ్వర్లు

**తొలి సమయం తొర్రూరు ఏప్రిల్ 25**
ఈనెల 27న జరగబోయే టిఆర్ఎస్ రజితొచ్చావా సభ లో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు గురించి తమ స్పష్టమైన వైఖరి ప్రకటించాలని తెలంగాణ ఉద్యమకారుల పురం మహబూబాబాద్ జిల్లా ముద్దసాని వెంకటేశ్వర్లు డిమాండ్ చేయడం జరిగింది తెలంగాణ రాష్ట్రం కోసం సంబంధ వర్గాల వారు తెలంగాణ ఉద్యమంలో తమ యొక్క విలువైనటువంటి సమయాన్ని కుటుంబాలను వదిలిపెట్టి తెలంగాణ రాష్ట్ర సాధన ధ్యేయంగా కొట్లాడే సందర్భంలో అనేక మైనటువంటి కేసులు నిర్బంధాలు ఎదుర్కొని తెలంగాణ రాష్ట్రం సిద్ధించే వరకు కొట్లాడినటువంటి చరిత్ర తెలంగాణ ఉద్యమకారులది ఉద్యమకారులు టిఆర్ఎస్ నేతృతంలో జరిగినటువంటి కార్యక్రమాలను తమ పిలుపును ఉద్యమం ఉద్భృతం చేస్తున్నటువంటి సందర్భంలో కేసులు నమోదు కావడం జరిగింది తద్వారా తెలంగాణ ఉద్యమకారులకు ఆర్థిక అది స్థితిగతులపై ఈ యొక్క ప్రభావం ఏర్పడింది గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ నాయకులను ఎమ్మెల్యేలను మంత్రులకు



మరియు గతంలో పనిచేసినటువంటి జిల్లా అధ్యక్షులకు అందరికీ మొరపెట్టుకున్న ఏమాత్రం స్పందించని కెసిఆర్ పోయిన ఎలక్షన్లో మాదిరిగా మౌనంగా ఉంటారా తెలంగాణ ఉద్యమకారులకు గుర్తించి ని తెలియపరచాలి ముఖ్యంగా ఉజమకారులు టిఆర్ఎస్ పార్టీలోనే 2021 నుండి నీతో పని చేసిన నాయకులు కూడా నీ పిలుపునందుకొని పనిచేసిన నాయకులు ఈరోజు నాడు 35 ఏండ్లు ఉన్న యువకుడు నేడు 65 దాటినాడు ఇప్పుడు ఇతనికి ఏం చేయని స్టేజిలో ఇంట్లో కనీస పెన్షన్ కూడా ఇంటి వ్యవహారాలు సరిదిద్దుకోలేక ఆర్థిక ఇబ్బందులతో సతమతమై నలిగిపోతున్న ఉద్యమకారుడు తెలంగాణ యువకుడు కాదా నీతో ఉద్యమం చేయలేదా పిలుపునందుకొని రాలేదా ఎందుకు ఇంత వ్యవస్థ ఉద్యమకారుల మీద పగ కెసిఆర్ గారు మీ ఉద్యమ స్ఫూర్తి మాలలో ఉన్నది ఉద్యమకారులను తక్షణమే గుర్తించాలి రేపు జరగబోయే రజితోత్సవ సభలో నిజమకరన్ ఆదుకుని గుర్తించి వారికి సంక్షేమ బోర్డు మరి పెన్షన్ అలాంటి చేస్తామని మీరు సభలో ప్రకటించాలి లేనియెడల ప్రధమంగా ఉద్యమకారుల ఘోష తగిలి రాజ్య స్టిల్ గా మిగులుతారో మీరే తేల్చుకోండి

# ఉగ్రవాదాన్ని తుదముట్టించాలి

**కొత్తగూడెం పౌర సమాజం ఆధ్వర్యంలో నిరసన దీక్ష**

**పాకిస్తాన్ ఉగ్రవాదులకు వ్యతిరేకంగా మిన్నంటిన నిరసనలు**

**మేం తలచుకుంటే పాకిస్తాన్ రూపురేఖలు కూడ మిగలవు**

**ఉగ్రవాదులకు కాంగ్రెస్ నేతల వార్నింగ్**




**తొలిసమయం, కొత్తగూడెం ఏప్రిల్ 25 :** ఉగ్రవాదాన్ని తుదముట్టించాలనేది భారత్ విధానమని, ఉగ్రవాదులను ఎదుర్కొనే విషయంలో దేశ ప్రజలంతా ఐక్యంగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ నేతలు అన్నారు. భద్రాద్రి జిల్లా కేంద్రం కొత్తగూడెం రైల్వే స్టేషన్ సెంటర్ లో కాశ్మీర్‌లో పాక్ ప్రేరేపిత మత ఛాందస ఉగ్రవాదుల దాడిలో అశువులు బాసిన అమాయక పర్యాటకులకు కొత్తగూడెం పౌర సమాజం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిరసన దీక్ష కార్యక్రమంలో పాల్గొని నివాళులార్పించి, పాకిస్తాన్ ఉగ్రవాదులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పహిల్గమ్ ఘటనలో ఉగ్రవాదుల చేతిలో మృతి చెందిన కుటుంబాలకు శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి కుటుంబాలకు సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవి ప్రసన్న, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, జెవిఎస్ చౌదరి యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు మాట్లాడుతూ ఈ దారుణానికి పాల్పడిన వారిని, కుట్ర పన్నిన వారిని బయటకు లాగి తగిన గుణపాఠం చెప్పాలని పహల్గాం ఉగ్రదాడి ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉగ్రవాదులు, వారి వెనుక ఉన్న శక్తులను విడిచిపెట్టకూడదని, ఇలాంటి పిరికిపంద చర్యలకు పాల్పడే వారికి త్వరలో గట్టి సమాధానమిచ్చి ఉగ్రవాదాన్ని తుదముట్టించాలన్నారు. ఉగ్రవాదులను ఎదుర్కొనే విషయంలో దేశ ప్రజలంతా ఐక్యంగా ఉన్నారని, భారత్ అతి పురాతన దేశమని, ఉగ్రవాదానికి భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. దేశ ప్రజలు ఈ సమయంలో ఉగ్రబాధిత కుటుంబాలకు సంఘీభావంగా అండగా నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. అత్యంత పాషవికంగా మతం ఏంటో అడిగి మరీ భారత ప్రజలను కాల్చి చంపడం హేయమైన చర్య అని అభివర్ణించారు. ముఖ్యంగా ఉగ్రవాదులు పర్యాటకుల వస్త్రాలు విప్పి వారు ఏ మతం వారు గుర్తించి మరి వేటాడి చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డు సభ్యులు వై శ్రీనివాస్ రెడ్డి, సుజాతనగర్ మండల అధ్యక్షులు చింతలపుడి శేఖర్, కెకె శ్రీనివాస్, పోస్టాఫీస్ వాసు, బాల పాసి, పూనెం శ్రీనివాస్, మైనారిటీ నాయకులు గౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## అభ్యర్థిస్తున్నాం శాంతి చర్చలకు ముందుకు రావాలి

# “లేఖ విడుదల చేసిన మావోయిస్టు పార్టీ”

**తొలి సమయం డెస్క్ హైదరాబాద్ ఏప్రిల్ 25:**
బీజాపూర్ తెలంగాణ సరిహద్దుల్లో ముట్టడి నిర్మూలన సైనిక చర్య తక్షణమే నిలిపివేయాలి- శాంతి చర్చలకు ముందుకు రావాలి కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్టు) నార్త్ -వెస్ట్ సబ్ జోనల్ బ్యూరో రూపేష్ పేరున లేఖను పత్రికా ప్రకటన ద్వారా విడుదల చేసింది. లేక వివరాలు ఇలా ఉన్నాయి: శాంతి చర్చల ద్వారా సమస్యలు పరిష్కారం కావాలని అందరూ కోరుకుంటున్నారు శాంతి చర్చలకు మా పార్టీ ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుంది శాంతి చర్చలకు సంబంధించి మా పార్టీ లేఖలు కూడా జారీ చేసింది విశ్వాస రాహిత్యాన్ని తొలగించేందుకు మా వైపు నుంచి నిరంతర ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయితే ప్రభుత్వ ఉద్దేశం వేరేలా కనిపిస్తోంది శాంతి చర్చల ద్వారా సమస్య పరిష్కారం అయ్యే


కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్)
నార్త్-వెస్ట్ సబ్ జోనల్ బ్యూరో
పత్రికా ప్రకటన
ఏప్రిల్ 25, 2025
శాంతి చర్చలకు ముందుకు రావాలి!!
రూపేష్
నార్త్-వెస్ట్ సబ్ జోనల్ బ్యూరో
కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్)

అవకాశం ఉన్నప్పటికీ అణచివేత హింస కాండ ద్వారా సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది దీని ఫలితంగా బీజాపూర్ తెలంగాణ సరిహద్దుల్లో భారీ సైనిక ఆపరేషన్ ప్రారంభమైంది ఈ ప్రచారాన్ని వెంటనే ఆపాలి బలగాలను ఉపసంహరించుకోవాలి. చర్చల ద్వారా సమస్యను పరిష్కరించే మార్గాన్ని అనుసరించి అనుకూల వాతావరణాన్ని కల్పించాలని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాం ఈ మార్గం సానుకూల ఫలితాలను ఇస్తుంది తుపాకీతో సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం అమలు చేస్తున్న కగార్ సైనిక ప్రచారాన్ని ఒక నెలపాటు వాయిదా వేయండి మా విజ్ఞప్తికి ప్రభుత్వం నుండి సానుకూల స్పందన కోసం ఆశతో ఎదురు చూస్తున్నాం.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101